# డా. వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం

## రైతుల సలహా కేంద్రం

### అధిక వర్షాల వలన ఉద్యాన పంటలలో చేపట్టవలసిన నష్ట నివారణ చర్యలు


డా. ఇ.కరుణ శ్రీ
విస్తరణ సంచాలకులు

డా.ఎల్.నారం నాయుడు
పరిశోధన సంచాలకులు

డా.టి.జానకిరామ్
ఉపకులపతి

# అధిక వర్షాలప్పుడు సాధారణంగా తీసుకోవలసిన జాగ్రత్తలు

- వీలైనంత త్వరగా చేలల్లో అధికంగా ఉన్న నీటిని తీసివేయాలి.
- పంట ఎదుగుదలకు తోడ్పడే విధంగా బూస్టర్ డోస్ ఎరువులను వేసుకోవాలి.
- అధిక తేమ వలన ఉధృతి పెరిగే అవకాశంగల తెగుళ్ళు మరియు పురుగుల నివారణ చర్యలు చేపట్టాలి.
- లేత తోటలలో చనిపోయిన మొక్కలను తీసివేసి క్రొత్త మొక్కలను నాటుకోవాలి.
- వర్షాలు తగ్గగానే వీలైనంత త్వరగా చెట్ల మధ్య దున్నడం వలన తేమ త్వరగా ఆరి చెట్లు కోలుకుంటాయి.
- అధిక గాలులకు వేళ్ళతో సహా ఒరిగిన చెట్లను లేపి నిలబెట్టి, మట్టిని ఎగదోసి ఊతమివ్వాలి.

# మామిడి



- ఒరిగిన / పడిపోయిన చిన్న చెట్లను లేపి మట్టిని ఎగదోయాలి.
- విరిగిన కొమ్మలను కత్తిరించి, పైభాగాన బోర్డో పేస్ట్ లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్ ను పూతగా పూయాలి.
- చెట్టు ఒక్కటికి 500గ్రా. యూరియా, 417గ్రా. మ్యూరేట్ ఆఫ్ పోటాష్ మరియు 25కిలోల పశువుల ఎరువును వేయాలి.
- వేర్లను తెగుళ్ల నుండి కాపాడడానికి కాపర్ ఆక్సీ క్లోరైడ్ ను 3గ్రా./లీ చొప్పున మొదళ్ళ వద్ద తడపాలి.
- పక్షి కన్ను తెగులు మరియు పండు కుళ్ళు వంటి తెగుళ్ళ నివారణకు కార్బండిజమ్ 1గ్రా./లీ చొప్పున కలిపి పిచికారీ చేయాలి.
- పురుగుల నివారణకు డైమిథోమేట్ 2మి.లీ లేదా క్లోర్ పైరిఫాస్ 2.5 మి. లీ లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి.

# మామిడి



- చెట్లు త్వరగా కోలుకోవడానికి పొటాషియం నైట్రేట్ 10గ్రా. మరియు బోరాక్స్ 1.25గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- తోటలలో పిందె రాలుడు నివారణకు ప్లానోఫిక్స్ 20 పి.పి.ఎం (2గ్రా./100లీ ) చొప్పున పిచికారీ చేయాలి.
- కోతకు సిద్ధంగా ఉన్న పండ్లను వీలైనంత త్వరగా కోసుకోవాలి.
- రాలిన పండ్లను వెంటనే ఏరి శుభ్రం చేసి మార్కెట్ కు పంపాలి లేదా విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసుకోవాలి.
- ఈ వర్షాలకు కాయలు లేని తోటలలో దుక్కి చేసుకొనుటకు, ఎరువులు వేసుకొని పచ్చిరోట్ట పైరును విత్తనం చల్లుకోవటానికి ఉపయోగించాలి.
- ఈ వర్షాలకు పండుఈగ ఉధృతి పెరిగే అవకాశం అధికంగా ఉన్నందున రైతులు తప్పక పండుఈగ ఎరబుట్టలు ఎకరానికి 4 నుండి 5 వరకు పెట్టుకోవాలి.



# అరటి

➢తోటలలో నిల్వ ఉన్న నీటిని వీలైనంత త్వరగా బయటకు వెళ్ళదీయాలి .

➢విరిగిన చెట్లను రెండు పిలకలు వదిలి కోసివేయాలి.

➢ చెట్లకు వెదురు కర్రలను పాతి ఊతమివ్వాలి.

➢అరటి చెట్లు 4 రోజుల కంటే ఎక్కువ నీటి ముంపుకు గురైతే ఏ వయస్సు తోటలలోనైనా తిరిగి కోలుకోవడం కష్టం.

➢ఒకవేళ కోలుకున్న తక్కువ ఎదుగుదల మరియు దిగుబడులు వస్తాయి.

➢నీటి ముంపులో తోట 2 రోజులు ఉన్నట్లయితే వీలైనంత త్వరగా నీరు తీసివేసి, తోటలను ఆరేలా చేసి చెట్టు ఒక్కింటికి 100గ్రా.యూరియా, 80గ్రా. పోటాష్ ఎరువులను వేసుకోవాలి.

# అరటి



➢3 నెలల వయస్సు కన్నా తక్కువ వయస్సు ఉన్న మొక్కలు 3 అడుగుల లోతు నీటిలో మునిగిపోతే నేల ఆరిన వెంటనే మరలా కొత్త పిలకలను నాటుకోవాలి.

➢గొర్రుతో అంతర సేద్యం చేసి మొక్కకు 100 గ్రా. యూరియా మరియు 80 గ్రా. మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ను 2–3 సార్లు 20–25 రోజుల కాలవ్యవధిలో వేయాలి.

➢ఆకులు, గెలలపై పొటాషియం నైట్రేట్ (13–0–45 (మల్టి–కె)) 5గ్రా. /లీటరు నీటికి చొప్పున వారం రోజుల వ్యవధిలో 3 నుండి 4 సార్లు పిచికారి చేయాలి.

➢సగం తయారైన గెల (75% లోపు పక్వానికివచ్చినగెల) లను ఎండిన అరటిఆకులతో కప్పి వుంచి 15 రోజుల లోపు కోసి మార్కెట్ చేసుకోవాలి.

➢వెదురుబొంగులతోఊతమిచ్చి, మొక్కలు పడిపోకుండా చూసుకోవాలి.

➢దుంపకుళ్ళు నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3గ్రా./ లీటరు నీటికి కలిపి లేదా బోర్డో మిశ్రమం 1 శాతం మొక్క చుట్టూతడిచేటట్లుగా నేలలో పోయాలి.

➢సిగటోక ఆకుమచ్చ తెగులును అరికట్టుటకు ప్రొపికొనజోల్ 1 మి.లీ. లేదా మాంకోజెబ్ 2.5 గ్రా./ లీటరు నీటికి కలిపి (1–2 సార్లు వారం రోజుల వ్యవధిలో) పిచికారి చేయాలి.

# బత్తాయి మరియు నిమ్మ



- తోటలలో నిలిచిన నీటిని తీసివేసి, పళ్ళాలలో తిరగవేసి వేరు వ్యవస్థకు ఎండ తగిలేలా చేయాలి.
- పడిపోయిన చెట్లను యధాస్థితికి తెచ్చి, ఊతమిచ్చి కట్టాలి. బయటకు వచ్చిన వేళ్ళపై మట్టిని కప్పి గట్టిగ అదమాలి.
- విరిగిన కొమ్మలను కత్తిరించి, పైభాగాన బోర్డో మిశ్రమం పోయాలి.
- 8సం॥ లు పైబడి, కాపునిస్తున్న తోటలలో చెట్టుకు 500గ్రా. యూరియా మరియు 750గ్రా. పోటాష్ ను వేసుకోవాలి.
- చెట్టు మొదళ్ళ దగ్గర 1% బోర్డో మిశ్రమం లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3గ్రా. /లీ నీటికి పోయాలి.
- తోటల్లో కాపు ఉన్నట్లయితే 2–4–D మందును 1గ్రా./100లీ నీటికి చొప్పున లేదా ప్లానోఫిక్స్ 2.5మీ. లీ /10 లీటర్ల నీటికి చొప్పున కలిపి పిచికారీ చేసి పిందె /పండు రాలడాన్ని నివారించుకోవాలి.
- బెంజైల్ అడినైన్ @ 50 PPM పిచికారీ చేయాలి (తద్వారా పత్ర రంధ్రాలు తెరచుకొని, భాష్పోత్సేకం అధికమయి నేలలోని అధిక తేమను నివారించుకోవచ్చు. తరువాత 19:19:19 లేదా పొటాషియం నైట్రేట్ @ గ్రా. /లీ పిచకారి చేయాలి.

# బొప్పాయి



➢మొక్క మొదళ్ళ దగ్గర ఉన్న నీటిని తీసివేయాలి.

➢మెటలాక్జిల్ ఎం.జడ్ 3గ్రా. లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3గ్రా. /లీటరు నీటికి కలిపి మొదళ్ళ దగ్గర పోయాలి.



➢సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని 5గ్రా. /లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

➢కోతకు తయారై ఉన్న కాయలను మార్కెట్ కి తరలించాలి.

➢పండు కుళ్ళు నివారణకు హెక్సాకోనజోల్ 2.మి.లీ లేదా డైఫెన్ కొనజోల్ 0.5మి.లీ + 0.5 మి.లీ (స్టికర్) జిగురు మందును కలిపి పిచికారీ చేయాలి.



# వివిధ కూరగాయ పంటలలో అధిక వర్షాల ప్రభావం

| పంట | లక్షణాలు |
|---|---|
| టమాట | మొక్క ఎదుగుదల తగ్గుతుంది, పూత రాలటం, ఎండు తెగులు, ఆకుమచ్చ తెగులు |
| వంగ | ఆకులు పసుపుబారటం, పూత రాలటం, అక్షింతల పురుగు, బాక్టీరియా మచ్చ తెగులు |
| మిరప | నారు కుళ్ళు, ఎండు తెగులు, ఆకుమచ్చ తెగులు, కొయనోఫోరా తెగులు |
| తీగజాతి కూరగాయలు | ఆకులు పసుపుబారటం, బూజు తెగులు |
| ఆకుకూరలు | ఆకు తినే పురుగు, ఆకుమచ్చ తెగులు |
| దుంపజాతి కూరగాయలు | అధిక శాఖీయోత్పత్తి, దుంప కుళ్ళు |

# యాజమాన్య పద్ధతులు



పొలంలో నిలచిన నీటిని బయటకు పంపివేయాలి

బోదెలపై లేదా బెడ్ లపై నాటుకోవాలి



# యాజమాన్య పద్ధతులు

- వర్షాలు ఆగిన వెంటనే 19:19:19 లేదా 13:0:45 లేదా యూరియా వంటి పోషకాలను పంటపై పిచికారి చేయాలి
- అవసరాన్ని బట్టి సూక్ష్మపోషకాలను కూడా పిచికారి చేసుకోవాలి





నేలకొంచెం ఆరిన తరువాత రసాయనిక ఎరువులను నేలలో వేసుకోవాలి

# యాజమాన్య పద్ధతులు



అధిక వర్షాలకు విత్తనం మొలకెత్తనపుడు లేదా లేత మొక్కలు దెబ్బ తిన్నపుడు నర్సరీలో నారు పెంచుకుని సమయాన్ని ఆదాచేసుకోవచ్చు

# యాజమాన్య పద్ధతులు



వర్షాలు ఆగిన వెంటనే అంతర సేద్యం చేసి కలుపును తొలగించడమే కాకుండా నేల త్వరగా ఆరేటట్లు చేసుకోవాలి

# యాజమాన్య పద్ధతులు





మొక్కలకు ఊతం ఇవ్వడం, పందిళ్ళ పై తీగజాతి కూరగాయలను సాగు చేసుకోవడం

# సస్య రక్షణ చర్యలు



**ఆకుతినే పొగాకు లద్దెపురుగు నివారణకు విషపు ఎరలను ఉపయోగించాలి** (అన్ని కూరగాయ పంటలు)



అక్షింతల పురుగు, చిత్త పురుగుల నివారణకు వర్షాలు ఆగిన వెంటనే క్లోరిపైరిఫాస్ @ 2 మి.లీ/లీ లేదా థయోడికార్బ్ @ 1 గ్రా /లీ పిచికారీ చేసుకోవాలి

(వంగ, కాకర, ఆగాకర)

# సస్య రక్షణ చర్యలు

**ఎండు తెగులు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ @ 3 గ్రా/లీ లేదా మెటాలాక్సిల్+ మంకోజెబ్ @ 2 గ్రా/లీ ను మొక్కల మొదళ్ళలో పోయాలి**

**(మిరప, టమాట, క్యాబేజి మొ. )**





**ఆకు మచ్చ తెగుళ్ళ నివారణకు కార్బండజిం @ 1 గ్రా/లీ లేదా మంకోజెబ్ @ 2.5 గ్రా/లీ ను పిచికారి చేసుకోవాలి**

**(మిరప, టమాట, చిక్కుడు, ఆకుకూరలు )**

# సస్య రక్షణ చర్యలు

బూజు తెగులు నివారణకు డైమిథోమర్ఫ్ @ 1.5 గా ్ర/లీ లేదా మెటాలాక్సిల్+ మంకోజెబ్ @ 2.0 గా ్ర/లీ ను పిచికారి చేసుకోవాలి

(బీర, కాకర, దోస, పొట్ల, సొర)





**బాక్టీరియా మచ్చ తెగులు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ @ 3 గా ్ర/లీ + ప్లాంటామైసిస్ @ 0.2 గా ్ర/లీ కలిపి పిచికారి చేసుకోవాలి**

(టమాట, వంగ, క్యాప్సికం)

# హార్మోన్ల వినియోగం

- ✓ నీటి ముంపు సమయంలో $GA_3$ మరియు BAP పిచికారి చేసుకుని నీటి ముంపు ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు
- ✓ NAA @ 40 ppm పిచికారి చేసుకుని పూత పిందె రాలటం అరికట్టవచ్చు
- ✓ నేలలో తేమ ఎక్కువగా ఉన్నపుడు సాలిసిక్ యాసిడ్ @ 100 ppm పిచికారి చేసుకుని మొక్కలో నిలువ ఉన్న పోషకాల వినియోగాన్ని పెంపొందించవచ్చు
- ✓ బ్రసినొలైడ్ @ 0.5 ppm పిచికారి చేసుకుని కిరణజన్యసం యోగ క్రి య పెంపొందించవచ్చు